28.3.1997 శుక్రవారం 12 పేజీలు సంపుటి:69 సంచిక:13 విడిప్రతి రూ.2.00లు Phone: 27354 Regd. No. HNL 18

# జమీన్‌రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

మీ వ్యాపారాభివృద్ధికి విలువైన వేదిక

జమీన్‌రైతు

నెల్లూరు జిల్లా ప్రత్యేక సంచిక

కాలం సెం.మీ. రూ.40/-లు

మాత్రమే. సంప్రదించండి

మేనేజరు – జమీన్‌రైతు

3వ వీధి, సావిత్రినగర్, నెల్లూరు – 4, ఫోన్: 27354

చంద్రబాబు రాజకీయ భవితవ్యం...

# మద్యం మంటల్లో మసి!

తెలుగు మహిళ వెన్నులో గునపం దించాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ఆమె ఆశల సాఫల్యమైన మద్య నిషేధాన్ని నిష్ఫలం చేశాడు. యావత్ ఆంధ్ర ఆడపడుచులంతా ఏకమై, రెండేళ్లపాటు ఉద్యమించి, శ్రమించి, పోలీస్ లాఠీ దెబ్బలు తిని సాధించుకున్న ఆశయాన్ని నిర్వీర్యం చేశాడు. 27 తేది రాత్రి రాష్ట్ర అసెంబ్లీ చరిత్రాత్మకమైన మద్య నిషేధ చట్టాన్ని నిరుపయోగం చేస్తూ తీర్మానం చేసింది. తెలుగు ప్రజల ఉద్యమాల చరిత్రలో ఇదొక అంధకార దినంగా నిల్చిపోతుంది.

ఎందుకోసం, ఎవరి కోసం చంద్రబాబు ఇంతటి దారుణ వంచనకు పాల్పడినాడో వూహించడం కష్టంగా వుంది. తనను, తన పార్టీని, తమ మాయమాటలను నమ్మి ఓట్ల వర్షం కురిపించిన ఆడపడుచులకు ఎందుకంత ద్రోహం చేశాడో అంచనా కందడం లేదు. అభివృద్ధి కార్యక్రమాలకు డబ్బు కోసం అనడం పచ్చి మోసం. మద్యం వల్ల కేవలం 500 కోట్లు మాత్రమే రాబడి వస్తుందని ఆర్థిక మంత్రి అశోక్ గజపతి రాజు ప్రకటించాడు. గత రెండేళ్లలో అంతకు అరింతలకు పైగా ఇదే సాకుతో పన్నులు విధించారు. 3 వేల కోట్లకు పైగా రాబడి పెరిగింది కాలంలో! అందువల్ల అది కారణం కానేకాదు. అక్రమ మద్యం సరఫరా, మాఫియా గ్యాంగ్‌ల విశృంఖలత్వం వంటివి ప్రభుత్వం తలచుకొంటె ఒక్క పూటలో సమసిపోయే సమస్యలు. తెలుగు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్పీలు ఈ అక్రమ వ్యాపారానికి పాల్పడు తున్నారని సాక్ష్యాధారాలతో సహా, పేర్ల జాబితా సమర్పించి; ప్రభుత్వం తనతో సహకరిస్తె వీరి ఆట కట్టిస్తానని జన్నత్ హుసేన్ ముఖ్య మంత్రికి నివేదించాడు. అదే కారణమైతే చంద్ర బాబు ఆ ప్రయత్నం కూడా చేసి వుండాలి. కాని తన పార్టీ నేతలపైన ఈగ కూడా వాలకుండా రక్షించా రాయన.

ఇంకెందుకు చేశాడీ ద్రోహం? ప్రపంచ బ్యాంకు అప్పు కోసమా? ప్రతిపక్షాలు ఆరోపించినట్లు లిక్కర్ లాబీ నుంచి అందిన వంద కోట్ల లంచానికి కక్కుర్తి పడి నందువల్లా? లేక అక్రమ మద్య వ్యాపారం అణచి వేయలేని అసమర్థత తోనా? కారణం ఏదైనా కాని – చంద్రబాబు ఆంధ్ర మహిళా లోకం మనసులు తీవ్రంగా గాయపరిచాడు; వారి ఎదల్లో వికసించిన ఆశల సుమాలను నిలిపి వేశాడు; వారు నిర్మించుకొన్న ఆశయాల పందిరిని నేల పడద్రోశాడు; ఈపాపం వూరికె పోదు; ఈ నేరం శిక్షను తప్పించు కోలేదు.

చంద్రబాబు ఒక్కడే ఈ ఘోరం తలపెట్టి వుంటాడని భావించ లేము. ఇందులో ఇంకా చాలా మంది భాగస్వాము లుండి వుండాలి. వారు మిత్ర పక్షాల నేతలూ కావచ్చు; దినపత్రికల యజమానులూ కావచ్చు; లిక్కర్ కుబేరులూ వుండి వుండవచ్చు. సిపిఎం నాయకుల అంగీకారం, ఈనాడు రామోజీ రావు సమ్మతి లేకుండా చంద్రబాబు ఈ సాహసం చేయలేడు. కాని, ఈ రోజు వరకు మాత్రం ఈనాడు పత్రిక సిపిఎం పార్టీ ఈ ఉత్తర్వుకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ఇదీ ఒక క్రమ పద్ధతిలో పన్నిన పథకం కావచ్చు. వారం, పదిరోజుల పాటు వీరే ఉద్యమం నడిపి, తర్వాత ఎత్తి కుదేస్తారన్నది ఒక సందేహం.

అయితే ఎందరెంత మభ్యపెట్టి, మాయచేసినా తెలుగు మహిళ మనసుకు తగిలిన ఈ గాయం మాత్రం అంత తేలికగా మానదు; వారి కడుపు మంట చల్లారదు; ఆ మంటల్లో తెలుగు దేశం

కొరవ 6 పేజీలో

## వైద్యులకు నెలవుకానున్న వెంకటగిరి
## వైద్యం కోరేవారికి ఈ అవకాశం అపూర్వం!

**ఏ ఆరోగ్య సమస్యకైనా ఆ రంగంలో నిపుణులతో చికిత్స ఉచితం!**

నెల్లూరు జిల్లాలోని ఏ ప్రాంతంవారైనా –
ఏ రకమైన రోగంతో బాధ పడ్తున్న వారైనా

**మార్చి 30 తేది వెంకటగిరి**
**విశ్వోదయ కాలేజీలో జరిగే**
**బృహత్తర వైద్యశిబిరంలో**
**ఉచిత చికిత్స పొందవచ్చు.**

గుండెజబ్బులు, ఉదర వ్యాధులు,
నరాల సమస్య, మూత్రకోశ చికాకులు,
దంత, నేత్ర, మానసిక, ఎముకల,
చర్మ, సుఖ, చెవి, ముక్కు, గొంతు, శ్వాసకోశ
తదితర వ్యాధులన్నిటిపైనా పరీక్షలు, చికిత్స.
కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరుగుతాయి.

మద్రాసు అపోలో, విజయ; హైదరాబాదు
అపోలో, తిరుపతి రుయా ఆస్పత్రులకు చెందిన
75 మంది స్పెషలిస్టులు ఈ శిబిరంలో
రోగులకు ఉచిత వైద్యసేవ లందిస్తారు.
అవసరమైన వారికి మందులూ ఉచితమే.

**శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి గారు**
నెల్లూరు జిల్లా పౌరులకందిస్తున్న అపూర్వ,
వైద్య సేవా కార్యక్రమమిది.
జారవిడుచుకోకూడని అద్భుత అవకాశమిది.

**ఉత్తమ వైద్య సలహాలు చికిత్స**
**ఉచితంగా పొందను అందరికీ ఇదే ఆహ్వానం.**

– వెంకటగిరి పౌర సంఘం



వివేకానందరెడ్డి చేత దీక్ష విరమింపజేసి, విజయాభినందన లందజేస్తున్న మాజీ ముఖ్యమంత్రి ఎన్. జనార్దనరెడ్డి.

# తిండిమానేసినా అజీర్తి చేసేంత రాజకీయ ప్రాభవం సిద్ధించింది!

రాష్ట్ర మునిసిపల్ ఛైర్మన్ల ఛేంబర్ అధ్యక్షుడు శ్రీ ఆనం వివేకానంద రెడ్డి మునిసిపల్ ఛైర్మన్లకు అధికారాలు సాధించడం కోసం చేసిన నిరసన దీక్ష విజయవంత మైంది. 19 నుంచి 26 తేది వరకు ఎనిమిది రోజుల పాటు అన్నం మానేసి నిరసన తెల్పారాయన. హైదరాబాద్‌లోని తమ ఛేంబర్ భవనం ఎదుటే ఈ దీక్ష జరిగింది. ఆయనతోటి ఏడుగురు మహిళా ఛైర్మన్లు కూడా నిరసన వ్రతం పూనారు.

తెలుగు దేశం ప్రభుత్వం మునిసిపల్ ఎన్నికలైతే జరిపింది కాని, ఛైర్మన్లను డమ్మీలుగా మార్చేసింది. వారికి ఎటువంటి అధికారాలూ ఇవ్వలేదు. ఉద్యోగులను బదలీ చేయాలన్నా, క్రమశిక్షణ చర్య తీసుకోవాలన్నా, పనులు మంజూరు చేయాలన్నా, నిధులు కేటాయించాలన్నా, కాంట్రాక్టు లివ్వాలన్నా బిల్లులు చెల్లించాలన్నా కమీషనర్లదే పెత్తనం. దీనితో ఎమ్మెల్యేలు కమీషనర్లను లోబరచుకొని, మునిసిపాలిటీలను తెర వెనుక నుంచి ఏలడం ప్రారంభించారు. ఫలితంగా ఛైర్మన్లు దిష్టిబొమ్మలై పోయారు.

ఈ అన్యాయం సవరించాలని ఛైర్మన్ల ఛేంబర్ తరపున వివేకానంద రెడ్డి చాలాసార్లు ముఖ్యమంత్రిని కలిశారు. మీటింగులూ జరిపించారు. కాని మెత్తగా అడిగితే ప్రభుత్వం చెవికెక్కు తుందా? అందుకే ఈ ఆమరణ దీక్ష.

వివేకా ఒక్కడి సమస్య అయి వుంటే ఇంతగా ఒళ్లు అలిసే ఉద్యమం చేపట్టి వుండేవాడు కాడు. మహిళా ఛైర్మన్లు గెల్చిన మునిసిపాలిటీలలో ఎమ్మెల్యేల జులుం మరీ జాస్తిగా

కొరవ 11 పేజీలో

# రొయ్యల రైతులు విజయం సాధించారు!

రొయ్యల రైతులకు పోబోయిన ప్రాణం తిరిగి వచ్చింది; కొన వూపిరితో పునర్జీవనం లభించింది. సుప్రీం కోర్టు తీర్పు తమ భవిష్యత్తుకు మరణ శాసనం కాబోయే సమయంలో పార్లమెంట్‌ను ఆశ్రయించి, బ్రతికి బయట పడ్డారు. తీర ప్రాంత నియంత్రణ చట్టం అతిక్రమించారనే నెపంతో సముద్రానికి, కాలువలకు దగ్గరగా వుండే రొయ్యల చెరువు లన్నిటినీ ధ్వంసం చేయాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అమలు కాకుండా చూసేందుకు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టింది. ఇది రాజ్యసభలో ఆమోదమై పోయింది. లోకసభలో వచ్చే నెల చర్చకు వస్తుంది.

ఈ బిల్లు రూపొందించడంలో కేంద్ర ప్రభుత్వం చాలా సాహసోపేతంగా వ్యవహరించిందనే చెప్పాలి. రైతుల బ్రతుకులు కాపాడ డానికి ఒక రక్షణ కవచం వలె రూపకల్పన చేశారు దాన్ని. దీని ప్రకారం సుప్రీం కోర్టు తీర్పు ననుసరించి ఏ చెరువునూ, ఏ అధికారీ ధ్వంసం చేయకూడదు. రానున్న ఆరునెలల కాలంలో రైతుల జోలికి ఎవరూ రారు. నిక్షేపంగా పంట సాగు చేసుకోవచ్చు. తీర నియంత్రణ చట్టం ఉల్లంఘన జరిగినదీ లేనిదీ నిర్ధారించే అధికారం కలెక్టర్ల నుంచి ఉపసంహరించి, కొత్తగా ఏర్పడే ఆక్వాకల్చర్ అథారిటీ స్వీకరిస్తుంది. ఇది వరకు వలె సముద్ర తీరం నుంచి 500 మీటర్లుగా కాకుండా, కేవలం 200 మీటర్ల వరకు మాత్రమే చెరువులు వుండరాదని నిర్దేశించారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయి, సాగులో వున్న చెరువులను ఆ పరిధిలో వున్నప్పటికి ఈ అథారిటీ ధ్వంసం చేయదు. కొత్తగా ఏర్పాటు చేయబోయే వాటికి మాత్రమే ఈ నిబంధన వర్తిస్తుంది. కాలువలు, నదుల ప్రక్కనుండే వాటినీ పరిరక్షిస్తారు. కాలుష్యానికి సంబంధించి అథారిటీ సమగ్ర అధ్యయనం జరిపి విడివిడిగా రైతులకు లైసెన్సులు మంజూరు చేస్తుంది. ఏ రైతు విషయంలోనూ ముందుగా సమాచారం తెల్పి, సక్రమమైన వివరాలు రాబట్ట కుండా ఎటువంటి చర్యా తీసుకోవడం జరగదు.

**పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందితే కోర్టు కష్టాలన్నీ గట్టెక్కినట్లే!**

ఇటువంటి స్పష్టమైన నిర్దేశాలతో రూపొందింది బిల్లు. వచ్చే నెలాఖరులో లోకసభలో కూడా ఆమోద ముద్ర పడిపోతే రైతులు హాయిగా, ఆందోళన లేకుండా కాలం గడపవచ్చు. ఇంకొక ప్రక్క సుప్రీం కోర్టు సైతం తన తీర్పు పునః పరిశీలనకు అంగీకరించింది. ఏప్రెల్ 25 తేది దీనిపై న్యాయవాదుల వాదనలు వినడానికి సమ్మతిస్తూ – ఏప్రెల్ 30 తేది వరకు తన తీర్పుపై స్టే మంజూరు చేసింది.

ఈ బిల్లు, ఈ స్టే – రెండూ కూడా రైతుల విజయం క్రిందే లెక్క. దాదాపు అన్ని రాష్ట్రాల నుంచీ రైతు ప్రతినిధులు ఢిల్లీ వెళ్లి, తమ తమ ప్రాంతం నాయకుల ఆసరాతో కేంద్ర ప్రభుత్వంపై తీవ్రమైన వత్తిడి తెచ్చి, బిల్లు రూపకల్పనకు ఒప్పించారు. డిఎంకె, తెలుగు దేశం, టిఎంసి, బిజెపి, కాంగ్రెస్ వంటి పార్టీలన్నీ ఇందుకు

కొరవ 11 పేజీలో

రత్నం
కోచింగ్ సెంటర్
14/46-A, హరనాథపురం, నెల్లూరు.
Ph:25473, 23602

PRE-EAMCET - 97
24-4-97
నుండి ప్రారంభం
10th క్లాసులో 500 మార్కు లపైన వచ్చిన వారికి FREE కోచింగ్ ఇవ్వబడును.
ఫీజు
హాస్టలు వసతితో రూ.3000/-లు
డే స్కాలర్స్‌కు రూ.1500/-లు

ఎం.పి. బై.పి. గ్రూపులు
రూ.100/- M.O./D.D.
పంపి సీటు రిజర్వు చేసుకోగలరు.
డైరెక్టరు

EAMCET - 97 CRASH COURSE
22-4-97
నుండి ప్రారంభం
ఫీజు
హాస్టలు వసతితో రూ.2500/-లు
డే స్కాలర్స్‌కు రూ.1500/-లు

Roopa Ads.Ph:23485.

# రైతుకు మేలుచేసే పంట భీమా పథకం వచ్చేస్తూంది!

కొండంత రాగం తీసి, తుమ్మెద పదం పాడిన తీరులో ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం అధ్వర్యాన 25 తేది కస్తూరిబా కళాక్షేత్రంలో రైతు సదస్సు జరిగింది. ఏర్పాట్లను సిపిఐ పార్టీ తన శక్తికి మించి, ఆర్భాటంగా చేసింది. కాని పద్ధతీ, పాడంటూ లేకపోవడంతో చివరకు సదస్సు వెలవెల పోయింది. ముఖ్య అతిధిగా వచ్చిన కేంద్ర వ్యవసాయ మంత్రి చతురానన్ మిశ్రా వచ్చింది మొదలు అనంతపూర్ వెళ్లాలని ఒకటే హడావుడి. ఆయనతో వచ్చిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాసరి నాగభూషణరావు, సభాధ్యక్షుడుసి.హెచ్. రాజేశ్వరరావుది కూడా అదే వరుస. స్వాగతం పలికిన రైతు నాయకుడు చంద్రమోహన్‌రెడ్డి, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు దశరథరామయ్య సగం సమయాన్ని నమిలి మ్రింగేసారు. దీనికితోడు కూర్చొనే సీట్ల కోసం కార్యకర్తల మధ్య వాగ్వివాదంతో సభలో రభస రేగింది. మిశ్రాజీ ఆంగ్ల ప్రసంగం సభికులకు కునుకు తెప్పించింది. సభాగౌరవాన్ని మరచిపోయి మంత్రితో పాటుసభికులందరూ పొలోమని బయలు దేరడంతో సదస్సు ఉద్దేశ్యం దెబ్బతిని పోయింది.

సదస్సులోమంత్రి మిశ్రా మాట్లాడుతూ తుఫాన్లు, కరవు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నప్పుడు ప్రస్తుతం అమలులో వున్న

### రైతుసదస్సులో కేంద్రమంత్రి

పంటల భీమా పథకం వుపయోగ పడడం లేదు. అందువల్లే పంటల భీమా పథకం సవరణ బిల్లును మరో 15 రోజుల్లో పార్లమెంటులో ప్రవేశ పెడుతున్నట్లు చెప్పారు. ప్రకృతి వైపరీత్యాలలో నష్టపోయిన రైతులకు తగిన న్యాయం జరగడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేస్తున్నా వాటిని మధ్యలోనే దోచుక తింటున్నారు. లోపభూయిష్టంగా ఉన్న ఈ విధానాన్ని సరిచేసేందుకే కొత్త విధానం ప్రవేశ పెడుతున్నట్లు వివరించారాయన. దేశంలో చాలా మంది రైతాంగం భీమా ప్రీమియం కూడా చెల్లించే శక్తిలేని వారని నాకు తెలుసు; అందువల్ల జాతీయ విపత్తు నిధి నుంచి ప్రభుత్వమే ఈ డబ్బు చెల్లించే విధంగా రూపకల్పన చేశాము. గ్రామపంచాయతీని యూనిట్‌గా చేసుకొని పథకం రూపొందించడం వల్ల రైతుకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఈ పథకం వల్ల తామెక్కడ ఆర్థిక సంక్షోభంలో చిక్కు కొంటామోనని రాష్ట్ర ప్రభుత్వాలు భయపడు తున్నాయి; రిజర్వుబ్యాంక్, ఇన్సూరెన్స్ కంపెనీలతో మాట్లాడి అటువంటి ఇబ్బందులు పరిష్కరించ జూస్తున్నాము అని చెప్పారు మంత్రి.

కొరవ 11 పేజీలో



ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నిర్వహించిన రైతు సదస్సులో ప్రసంగిస్తున్న కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి ఎన్. చతురానన్ మిశ్రా, జిల్లా కలెక్టర్ సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే జెకె రెడ్డి.

## సణుగుడు

* *నల్లధనంతో ఎర్రజెండా తోరణాలు*
* *మూడు పెద్ద కుటుంబాల సొమ్ము స్వాహా?*
* *యూత్ కాంగ్రెస్ ఎందుకోసం?*

25 తేది నెల్లూరులో జరిగిన సిపిఐ రైతు సదస్సు వైపు తేరిపార జూస్తే - నాకెందుకో ఏదోతేడా వున్నట్లన్పించింది. జిల్లాలో సిపిఐ మృతప్రాయ పార్టీ. దానికున్న నాయకులను లెక్కించడానికి ఒక చేతి వ్రేళ్లే జాస్తి; కార్యకర్తల సంఖ్యకు కూడా రెండు చేతుల వ్రేళ్లు చాలా ఎక్కువ. ఎప్పటి నుంచో అంటి పెట్టుకొని వుంటూ, ఈ వయస్సులో వదిలిపెట్టడం ఎందుకులే అన్నట్లు వూగులాడు తుంటారు నాయకులనబడే నలుగైదుగురు ముసలివాళ్లు, వారి జెండా చూసి కూడా చాలా కాలమైంది. ఎక్కడా పేరు, ప్రస్తావనలే వుండడం లేదు. అటువంటి సిపిఐ వున్నట్లుండి రైతు సదస్సు జరపడమే విచిత్రమనుకొంటె - దాని కంత జనం రావడం మరీ విశేషమేకదా? రోడ్డు పొడవునా ఎర్ర తోరణాలు.... అరటిబోదెల అలంకరణలు.... స్వాగత ఆర్చీలు.... బ్యానర్ల దడ బడలు దండిగా కన్పించడం మరీ విశేషం. వేదికనైతే పెండ్లి మండపం వలె జిగేల్ మన్పించారు. సదస్సు ప్రాంగణంలో తెల్లటి చొక్కాలపైన ఎరుపు, పచ్చ కలిసిన బ్యాడ్జీలు తగిలించుకొని కోలాహలంగా తిరుగుతుండిన కామ్రేడ్స్‌ను చూస్తే నాకేదో అసహజత్వం కొట్టొచ్చినట్లు కన్పించింది. ఆరాతీసి చూస్తే - నల్లధనం తాడుతో పేని ఈ ఎర్ర తోరణాలు వేలాడదీశారని తెలిసింది. టౌన్‌లో డబ్బున్న పెద్దలందరినీ 'పిలిపించి' మరీ దండారట; ఆ పనికి ఇక్కడ చాలినంత మంది లేక పోవడంతో హైదరాబాద్

### డోలేంద్ర

నుంచి ఒక స్పెషల్ టీమును దింపినట్లున్నారు. అందువల్లే, ఈ సదస్సు అంతటి కళ సంతరించుకొన్నట్లుంది. అయితే అసలీ సదస్సు ఎందుకు జరిపినట్లు; జరిపి ఏమి సాధించినట్లు; ఏమి చర్చించినట్లు; వంటి ప్రశ్నలు వేసుకొంటె మాత్రం సమాధానాలు అంతుబట్టడం లేదు. ఢిల్లీ నుంచి హడావుడిగా వచ్చి, నాలుగు ముక్కలు మాట్లాడేసి, సభను దుద్దులో కలిపేసి, జారిపోతున్న పంచె పైకెగ్గట్టు కొంటూ పరుగెత్తి హెలికాప్టర్ ఎక్కేసిన కేంద్రమంత్రి మిశ్రా ప్రసంగం వినడానికి మాత్రమే అయితే - ఎకు గెనా ఒక పబిక్

కొరవ 7 పేజీలో

# చదువు రానివారు చేసే శాసనాలు చట్టుబండలౌతాయి!

భారతీయ జనతా పార్టీ లోక్‌సభ సభ్యునిగా ఎంపికై, అటుపిమ్మట డిప్యూటీ స్పీకర్ అయిన సూరజ్‌భాన్ 22 తేది ఏనుగ పట్టాభిరామిరెడ్డి కాంశ్య విగ్రహాన్ని ఆవిష్కరించడానికి నెల్లూరు వచ్చారు. పెద్దమనిషిగా పేరున్న భాన్ సోమశిల అతిధి గృహంలో విలేఖరులతో చాలా నిజాయితీగా మాట్లాడారు. ఒక వ్యక్తిని ప్యూన్‌గా నియమించాలన్నా కొన్ని విద్యార్హతలు కావాలి. కానీ అక్షరం ముక్కరాని వారు కూడా ప్రజా ప్రతినిధులై పోతున్నారు. రాజకీయ పార్టీలు మంచి ప్రవర్తన, పేరున్న వ్యక్తులనే ప్రజా ప్రతినిధులుగా ప్రతిపాదించి, అటువంటి వారికే టిక్కెట్లు ఇవ్వాలి. సత్ ప్రవర్తన లేనివ్యక్తి ప్రజా ప్రతినిధిగా ఎన్నికై, కోర్టులో దోషిగా రుజువై జైలుకు వెళితే ఆయన ప్రాతినిధ్యానికి ఏమి అర్థముంటుందన్నారాయన. భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెండు విషయాలపై బాధపడే వారు; ఒకటి రాజ్యాంగాన్ని హిందీలో కాకుండా ఇంగ్లీషులో

### నెల్లూరుసంగతులు

వ్రాయడం; రెండవది ప్రజా ప్రతినిధికి కనీస విద్యార్హత లేక పోవడం - ఈ రెండు అంశాలు ఆయన పదేపదే ప్రస్తావించారు. ఎమ్మెల్యే మెట్రిక్యులేషన్, ఎమ్పీ డిగ్రీ వరకైనా చదువుకొని ఉంటె పార్లమెంటరీ వ్యవస్థ చక్కగా నడుస్తుందన్నారు. దేశంలో రిజర్వేషన్లు ఎత్తి వేయాలంటె ముందుగా కుల వ్యవస్థను నిర్మూలించాలని భాన్ అభిప్రాయపడ్డారు.

### భావకవిత్వ పరిమళాలు వెదజల్లిన దేవులపల్లి!

అమృత మాధుర్యాన్ని, వసంత సుమసౌరభాన్నీ, ప్రకృతి గాలుల పులకింతల్నీ, పంచామృతంలా రంగరించి తెలుగు అక్షరాలను అందులో సుస్నాతాలను గావించిన కవి దేవులపల్లి కృష్ణశాస్త్రి - అని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ కొత్తపల్లి వీరభద్రరావు అభిభాషించారు. సింహపురి సాహిత్య, సాంస్కృతిక అకాడమీ, హైదరాబాద్ కిన్నెర ఆర్ట్స్ థియేటర్ సంయుక్త

కొరవ 11 పేజీలో

A LION IN THE CEMENT WORLD

సిమెంటు రంగంలో రారాజు

ప్రియాసిమెంట్

ప్రియదర్శిని సిమెంట్ లిమిటెడ్ వారి ఉత్పాదన

## సణుగుడు

4 పేజీ కొరవ

మీటింగ్ పెట్టేసి వుంటే సరిపోయేది. రైతు సమస్యలు చర్చించడమే సదస్సు లక్ష్యమై వుంటే - మాట సామెతకైనా ఆ పని చేయించి వుండాలి. కాని మంత్రి రాకతో మొదలైన సదస్సు, మంత్రి పోకతో ముగిసిపోయింది. ఆ మహా గొప్ప సభలోనూ - సీట్ల దగ్గర పేచీ; కార్యకర్తల కొట్లాట; వాలంటీర్లుగా నిలబడిన నాయకులనబడే వారి అతి ప్రవర్తన వెగటుగా, ఎబ్బెట్టుగా వుండినాయి.

కమ్యూనిస్ట్ పార్టీలు ఆఖరకు ఒక చిన్న సభను సైతం క్రమ శిక్షణాయుతంగా జరిపించలేని దగుల్బాజీ తనానికి దిగజారి పోయాయా? నల్లధనంతో ఎర్ర తోరణాలు కట్టించిన తర్వాత కమ్యూనిజం గురించి మాట్లాడడం ఎందుకంటారా? నిజమే, నాదే తప్పు - ...ంపలేసు కొంటున్నాను!

***

జిల్లాలోని మూడు పెద్ద భూస్వామ్య కుటుంబాలకు చెందిన వారసత్వపు ఆస్తి 'ధర్మకర్తల' అధర్మ ప్రవర్తనకు ఆహారమై పోతూంది. ఈ ముగ్గురూ తమ జీవిత కాలంలో జిల్లాలో తిరుగులేని శక్తులుగా వెలుగొందిన వారే కావడం గమనార్హం. వారు బ్రతికున్నంత కాలం వారి పలకరింపే తమకు గౌరవంగా భావించిన వారు వారు గతించిన తర్వాత వారి వూసే విస్మృత కుండా చేసేయడం విచారకరం.

ఆర్‌ఎల్‌రెడ్డి గారు స్వర్గస్థులై పద్నాలు గేళ్లయి పోయింది. బ్రతికినంత కాలం ఎంత రాయల్‌గా, ఘనంగా, గర్వంగా బ్రతికా రాయన? దానకర్ణుడి గానూ ప్రశంస లందుకున్నాడు. ఆయన హఠాన్మరణంతో ఆయన ఆస్తి, అంతస్తు, దానధర్మాలు, దాతృత్వ సంస్థలు అన్నీ అదృశ్యమై పోయాయి. ఆయనకు ప్రత్యక్ష వారసు లెవ్వరూ లేరు. చనిపోయే నాటికి కోట్ల రూపాయల ఆస్తి, సొమ్ము వుండినాయి. అదంతా ఏమైపోయిందో, ఎవరు అనుభవిస్తున్నారో తెలియదు. కనీసం ఆయనున్నప్పుడే ఏర్పడిన ఆర్‌ఎల్ రెడ్డి ట్రస్ట్ ఆస్తినైనా ప్రజల కుపయోగ పెట్టడం లేదు.

రేబాల సుజాతమ్మ గారిది మరొక విషాద కథ. నెల్లూరులో జమీందారు వలె బ్రతికిన కుటుంబం ఆమెది. రాచరికపు సౌఖ్యం, మర్యాద, గౌరవా లందుకున్నా వారామె. మగ దిక్కులేని సంసారంగా యాభై ఏళ్లకు పైన నడవడంతో ఆ కుటుంబ గౌరవం, ఖ్యాతి, మన్ననలు ఆమె వున్నప్పుడే మట్టిగొట్టుక పోయాయి. ఆమె గతించిన తర్వాత ఆమె ఆస్తి అట్లే అన్యాక్రాంతమై పోయింది. పోయింది పోగా మిగిలినది కోర్టుల్లో వున్నది. మరణానికి కొద్ది రోజుల ముందు సుజాతమ్మ గారు కృష్ణ మందిరం నిర్మించి, కొంతకు కొంత తన చేతితో ఖర్చు చేసారు. తతిమా ఆస్తినంతటినీ అన్నేళ్లు కాపాడి ఎందుకూ కొరగాకుండా చేసి వెళ్లారామె. ఆమె తరఫున ప్రశ్నించే వాళ్లు లేక పోవడంతో అది ఏమై పోతున్నదీ తెలియడం లేదు.

అంత పేరు ప్రఖ్యాతులు కల్గిన బెజవాడ గోపాల రెడ్డి గారికి అదే అన్యాయం జరగడం క్షమించరాని విషయం. [illegible] క్రితం ఆయన తన పేరుతో మంచి పనులేవైనా చేపట్టడానికి కొంత నిధి ఏర్పర్చారు. ఆయనున్నప్పుడూ ఆ నిధి సద్వినియోగ కాలేదు; మరణం తర్వాత అసలే అదృశ్యమై పోయింది. కనీసం ఆ డబ్బుతో ఆయన జీవిత చరిత్ర అచ్చు వేయించినా కొంతకు కొంత సార్థక మయ్యేది.

ఆర్‌ఎల్ రెడ్డి, సుజాతమ్మ గార్ల ఆస్తిని ప్రజాపరం చేయడం; ప్రజల కుపయోగపడే సంస్థలు స్థాపించడం న్యాయం. 'ధర్మకర్తలు' గా నియమితులైన వారు ఇప్పటికి ఆరగించింది చాలు - ఇకనైనా తమ బాధ్యతలు నెరవేర్చడం మంచిది. నిజానిజాలు జనం దృష్టిలో పడితే - పెద్దరికాలకు ప్రమాదం!

* * *

జిల్లాలో యూత్ కాంగ్రెస్ అనే విభాగం ఒకటి నడపవలసిన అవసరం వుందా? దానివల్ల ఎవరికైనా, ఏదైనా వుపయోగం వుందా?

రాజకీయ పార్టీల యువజన విభాగాల ఉద్దేశ్యం - యువతరంలో తమ తమ పార్టీలను ప్రవేశ పెట్టడం; యువకులను ఆకర్షించడం. కానీ కాంగ్రెస్ విషయంలో ఆ రెండూ జరగడం లేదు. కొందరు యువకులు బ్రతకడానికి అదొక వేదికగా వుపయోగ పడుతున్న దంతే! నిష్ఠూరమన్పించినా అది నిజం. ఎన్‌ఎస్‌యుఐ అనబడే విద్యార్థి కాంగ్రెస్ పరిస్థితీ అంతే! ఇవికాక బిసిల పేరుతో, మహిళల పేరుతో, ఎస్‌సిల పేరుతో, ఎస్‌టిల పేరుతో, న్యాయవాదుల పేరుతో, రైతుల పేరుతో, సేవాదళ్ పేరుతో, ఇంకా ఇంకా పలు పేర్లతో కాంగ్రెస్‌కు చాలానే అనుబంధ సంఘాలున్నాయి. కానీ వాటిలో ఏ ఒక్కటి సక్రమంగా పనిచేస్తున్నట్లు; పార్టీకి కాని, ప్రజలకు కాని వుపకరిస్తున్నట్లు నాకన్పించడం లేదు.



బాలాజీ గ్రూప్ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ పి.వి. ప్రసన్న కుమార్ రెడ్డి కుమార్తె నివేదిత, రాకేష్ వివాహం ఇటీవల నెల్లూరులో జరిగింది.

పార్టీ అధికారంలో వున్నప్పుడు సరే - వీరికి రాబడి వనరులు వెతుక్కోవడంతోనే పుణ్యకాలం సరిపోతూంది. కనీసం ప్రతిపక్షంలో వున్నప్పుడైనా తమ ఉనికి, తమ పదవుల వునికి తెలుసు కోవడానికి వీరెటువంటి ప్రయత్నం చేయడం లేదన్నదే బాధ.

వుండేవారిలో ఇప్పటి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి నయం; కనీసం తన పదవి నర్థం

కొరవ 6 పేజీలో

National నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరికొత్తగా 'టాప్‌సీల్' తో నాణ్యతకి సంబంధించిన I.S.I చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిట ఎలక్ట్రిక్ -జపాన్‌వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రాడక్ట్స్ తయారీదారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది.




నిప్పో

ప్రపంచ ప్రసిద్ధి చెందిన
జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్‌వారి
సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.

జై తెలుగుదేశం

జై జై తెలుగుదేశం

# కృతజ్ఞతాంజలి



శ్రీ నారా చంద్రబాబునాయుడు



శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



శ్రీ పరసా వెంకటరత్నం



కీ॥ శే॥ ఎన్.టి.రామారావు

రాష్ట్ర ముఖ్యమంత్రి

**శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి**

ఆశీస్సులతో నెల్లూరు జిల్లా **తెలుగుదేశం పార్టీ అధ్యక్ష** పదవి, కార్యవర్గ ఎన్నికకు ఏకగ్రీవంగా ఎంపికయ్యేందుకు కృషిచేసిన మంత్రివర్యులు

**శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిగారు**

**శ్రీ పరసా వెంకటరత్నంగారు**

శాసనసభ్యులు శ్రీ టి.రమేష్‌రెడ్డి, శ్రీ యల్లసిరి శ్రీనివాసులురెడ్డి, శ్రీ కొమ్మి లక్ష్మయ్యనాయుడు,

శ్రీ కె.విజయరామిరెడ్డి, శ్రీ బల్లి దుర్గాప్రసాద్‌రావు, శ్రీ వి.వై.కె.యాచేంద్ర,

శ్రీ ఎన్.ప్రసన్నకుమార్‌రెడ్డి గార్లకు,

జడ్.పి.పి. ఛైర్ పర్సన్ **శ్రీమతి ఎం.నాగభూషణమ్మ**

డి.సి.ఎం.ఎస్. ఛైర్మన్ **శ్రీ ఎం.శేషయ్య**

నెల్లూరు డెయిరీ ఛైర్మన్ **శ్రీ ఎం.గోపాలకృష్ణయ్య చౌదరి,**

రాష్ట్ర టి.డి.పి. కార్యవర్గ సభ్యులు **శ్రీ వంటేరు వేణుగోపాల్‌రెడ్డి**

మరియు మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు, జడ్.పి.టి.సి. సభ్యులు,

మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలకు

## నా హృదయపూర్వక కృతజ్ఞతాంజలి.

జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఆశయాల సాధనకు అహర్నిశలు పాటుపడతానని తెలియజేసుకొంటున్నాను. నాపై ఈ గురుతర బాధ్యతను రెండవసారి ఉంచి నన్ను **జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా** ఎన్నికచేసిన

**మిత్రులకు, శ్రేయోభిలాషులకు**

మరోమారు **నా కృతజ్ఞతలు**

తెలియజేసుకొంటున్నాను.

# వేనాటి మునిరెడ్డి

జిల్లా టి.డి.పి. అధ్యక్షులు,

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు,

నెల్లూరు.

